# జీవిత నిర్ణయం

శ్రీ ఎస్. ఎస్. రాజేష్

బయట హోరున వర్షం కురుస్తోంది. ఉరుములు ఫెళ ఫెళమంటున్నాయి. బయటకు వెళ్లడానికి వీలులేదు. తలుపులు దగ్గరగా వేసివచ్చి యీజీ ఛెయిర్లో కూలబడ్డాను. తలపోటు ఎక్కువగావుంది. దానికి తగ్గట్టు ఆలోచనలుకూడా అలాగే వున్నాయి. వీటన్నిటిని చీల్చివేస్తూ, తలుపులు ధభాలున తోసుకుని ఎవరో లోపలికి వచ్చారు. ఎదురుగానున్న శారదనుచూసి ఆశ్చర్యపోయాను. బట్టలు కొద్దిగా తడిసాయి. మొహంజేరుకు పోయినట్లుంది. చెక్కిళ్లమీద కన్నీటిచారలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మెల్లిగా ఈలోకంలోకి వచ్చి; "లోపలికిరా! శారదా, వర్షంలో తడిసిపోయావు" అన్నాను.

తడిసిపోయిన చీరకుచ్చెళ్లు పిండుకుని మెల్లగా లోపలికివచ్చింది.

"అలా కుర్చీలోకూర్చో! వర్షంలో తడిసి మరీ వచ్చావ్, ఏంపనిమీద?" అని ప్రశ్నించాను.

నేనువేసిన ప్రశ్నకు సమాధానంగా అంతవరకు దించుకొన్న మొహాన్నిపైకెత్తి; "నువ్వు నన్ను నిజంగా వివాహమాడదల్చుకున్నావా?" అని భోరున ఏడ్చింది శారద.

నాకు అర్థం అవలేదు ఈప్రశ్న శారద నోటమ్మాట ఎందుకు వచ్చిందో. "ఏమిటి శారదా! అలా అడుగుతావు. నేను యిదివరలో నీకెన్నిసార్లు చెప్పాను. నిన్ను తప్ప యింకెవ్వరిని పెళ్ళిచేసుకోనని" అన్నాను.

"నాకు యిన్నాళ్ళనుంచివున్న అనుమానం యీరోజున తీరింది."

"నేననుకుంటూన్నదీ అదే" నవ్వుతో అన్నాను.

"నిజంగా మనిద్దరికీ వివాహం అవుతుందా?"

"ఆ అనుమానం నీకక్కరలేదు"

"కాదు! శేఖర్!! నా అమాయకత్వాన్నిచూసి అలా అన్నావేమో"

"ఇంత అనుమానంతో ఈ హోరున కురిసేవర్షంలో ఎందుకు వచ్చావో నాకు తెలియడములేదు" కొంచెం చిరాకుతో అన్నాను.

"నీకు గనక అర్థమయితే నన్ను క్షమిస్తావుకదూ!" ప్రాథేయ పూర్వకంగా అడిగింది శారద.

"నువ్వేమి చేశావని నిన్ను క్షమించడానికి"

"ఆ! క్షమిస్తాను"

"ఎంత పెద్దనేరమయినా"

"ఆ!" "అయితేవిను" అని శారద ప్రారంభించింది.

"నువ్వు నన్ను ఎలా ప్రేమిస్తున్నావో నిస్నేహితుడు రాజుకూడా నన్ను ప్రేమిస్తున్నాడు. నేను యిద్దరిలో ఎవరికి మోసం చెయ్యడంలేదు. ఇలావుండగా ఒకరోజున రాజు కాలేజీకి మధ్యదారిలోనే కనబడి షికారుకి వెడదామన్నాడు. నాకు యింటి దగ్గర పనులున్నాయని చెప్పాను. రానన్నా కాని బలవంతంమీద ఒప్పించి తీసుకు వెళ్ళాడు. అప్పటికి చీకటి పడుతోంది. గాంధీనగరం పార్కు చేరుకుని ఒకబెంచీ మీద కూర్చున్నాం. జనంరద్దీ తగ్గిపోతోంది. చల్లటిగాలి వీస్తోంది, కొద్దిసేపు కాలేజీకబుర్లు అయ్యాక ప్రణయకబుర్లు లోకి దింపాడు. నాకు చాల అసహ్యం వేసింది. "శారదా" అన్నపిలుపుతో ఉలిక్కిపడి అతనికేసి చూశాను. ఆరోజు రాజు మొహం అదోలావుంది.

"చూశావా! శారదా! ఆ పిండార బోసినట్లు వెన్నెల; మలయమారుతంలా వీస్తున్న ఆచల్లనిగాలి వృధాఅయిపోతున్నాయి." అన్నాడు రాజు.

"అయితే" అన్నాను. "మనం యిలా కూర్చోవడం తగదు." అని వెకిలిగా నవ్వి నాచేయి పట్టుకున్నాడు. తర్వాత నన్ను అంధకారంలోకి లాగుకొనిపోయాడు. తర్వాత నన్ను మాయింటిదగ్గర దిగబెట్టాడు.

యింతవరకూ చెప్పి పెద్దపెట్టుగా ఏడవ్వం ప్రారంభించింది. కొద్దిసేపటికి తమాయించుకుని మళ్లా యిలా చెప్పింది.

"యింకా అయిపోలేదు శేఖర్! వాడు అంతటితో ఒదిలిపెట్టలేదు. కొన్నాళ్ళకి గర్భవతి నయ్యాను. రాజుదగ్గరికి వెళ్ళి చెప్పాను. నాకేమీ తెలియదన్నట్లు మాట్లాడాడు. వివాహం చేసుకోనమంటే చేసుకోనన్నాడు." అని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"శేఖర్! నేనుచేసినతప్పు దానికి శిక్షా పకు తెవ్వరో చెప్పవూ" అని నాకాళ్ళ మీద పడింది.

"శారదా! అలా ఏడవకు; ప్రపంచంలో ఎంతమంది తప్పులు చెయ్యడంలేదు. ఆతప్పుల్నే పట్టుకుని వ్రేలాడుగున్నారా?" అని ఊరడించాను.

అంతటితో ఊరుకోక మళ్లీ ఏడుస్తూ; "శేఖర్! ఈబిడ్డనేం చెయ్యాలో నాకు తెలియటంలేదు" శారద అంది.

"శారదా! నువ్వేం భయపడవద్దు. నాకు పిల్లలంటే యిష్టం. నేను నిన్ను వివాహం చేసుకుంటాను" అన్నాను.

"నిజంగా! శేఖర్" ఆమెకళ్లు దివ్యజ్యోతుల్లా వెలిగాయి.

"అవును! శారదా!". శారదమళ్ళీ ఏడ్చింది.

"ఎందుకు శారదా! మళ్లీ కళ్లమ్మట నీళ్లెట్టుకుంటావు"

"కాదు! నువ్వు నాకళ్లు నాచేత తెరిపించావు" కళ్ళు తుడుచుకుంటూ అంది శారద. "అంటే" అన్నాను.

"యింతవరకూ యిద్దరిని ప్రేమిస్తున్నాను. ఆయిద్దరిలో నేను ఎవరినిపొందాలో తెలియక చాల యిదయ్యాను- కాని-

"అయితే" ఆమె నవ్వింది. ఇంత

వరకూ ఏడ్చింది. క్షణంలో మార్పెలా వచ్చిందా అని ఆశ్చర్యపోయాను.

"నువ్వు ఆశ్చర్యపడుతున్నావు కదూ శేఖర్! నీకు నేనింతవరకు చెప్పిన సంఘటనను యిదివరకు రాజుతో చెప్పాను నీ పేరుతో. అకటిసహృదయుడు నన్ను తూలనాడాడు. ధనం కంటబడేసరికి కళ్లుమూసుకుపోతాయి కాబోలు" అంది శారద నవ్వుతూ.

"ఆ! యిదంతా, నిజంకాదన్నమాట"! తెల్లబోయి ఈజీచెయిర్లో వెనక్కి జార్లబడిపోయాను.

"కాదు! మొన్న కాలేజీ ఫంక్షన్స్‌లో నన్నో నాటకంలో వేషం వెయ్యమన్నారు. ఆ వేషం యీమాదిరిదే. నిన్ను వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో యిలా చేశాను. నన్ను క్షమిస్తావుకదూ" అంది శారద.

"దీనికోసమని యింతకష్టపడ్డావెందుకు?"

"యింతకష్టపడితేనేకాని నాజీవితేశ్వరుణ్ణి ఎన్నుకోలేకపోయాను."

"చాల మంచిపనిచేశావు. శారదా! అయితే మళ్లీ నెలలోనే మనిద్దరి పెళ్లి" నవ్వుతూ అన్నాను.

"నేను వెళ్లవస్తాను"

"యింకా వర్షం తగ్గలేదు-తగ్గాక వెడుదువుగాని"

"సరే" అంది నవ్వుతూ శారద.

తర్వాత ఒకగంటసేపు సరదాగా మాట్లాడుతూ గడిపాము.

కేసరిగారి
శ్రీఫలాది పానకం
గర్భమునందు, నోటియందు మేహజబ్బులవల్ల, యితర కారణములవల్ల పుండగుట, చీము నెత్తురుతో మలము వెలువడుట, నీళ్ల విరేచనములను నివారించును. గ్రహిణిజబ్బులు, అతిసారము, కడుపునొప్పితోకూడిన జిగట విరేచనములను నమ్మకముగా కుదుర్చును.
వెల రు. 1.60
కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు — 14.



అన్ని నొప్పులకు
అమృతాంజనము